జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :313 పేజీలు 8 వెల : 5 శనివారం 02 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు


**రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం**

**త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు**

**2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి**

**దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే**

**గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు**



కడప: హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు.



# కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

అమరావతి: ఏపీలో 6,100 పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి తుది ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి అనిత వీటిని విడుదల చేశారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో, జి.రమ్య మాధురి (159) రెండో స్థానంలో, మెరుగు అచ్యుతారావు(144.5) మూడో స్థానంలో నిలిచారు.

# ఏపీ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదల



అమరావతి: ఏపీ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదలైంది. ఈ మేరకు డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో కీని అందుబాటులో ఉంచారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రాథమిక 'కీ' విడుదల చేసిన తర్వాత అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు. విషయ నిపుణుల బృందం ఈ అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి తుది 'కీ' రూపొందించినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ తెలిపారు. ఫైనల్ 'కీ' పై ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించడం లేదని పేర్కొన్నారు. కీ కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16,347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. త్వరలోనే డీఎస్సీ ఫలితాలను వెల్లడించే అవకాశముంది.




## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా

ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో

నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి

కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు

లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు




## కెటిఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత

# రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకం

**ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారం**

**పక్రియను పరిశీలించిన కలెక్టర్**



విజయవాడ: ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారంచుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని.. ఇదో విప్లవాత్మకమైన మార్పు అని, కొత్త విధానంలో ఒకేరోజు ఒకే చోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి నగరంలోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న పక్రియను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్యలక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ పక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికేట్ జనరేట్ అయినంత వరకు పక్రియను పరిశీలించారు. ఇదంతా అరగంటలోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత మునిసిపల్ రికార్డుల్లో యజమాని పేరు మారాలంటే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడం, అక్కడ ఆ పక్రియ పూర్తికి కూడా కొంత సమయం పట్టడం జరుగుతుండేదని.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ఆటో మ్యుటేషన్ వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుందని.. మునిసిపల్ డేటా బేస్‌లో ఆటోమేటిక్‌గా యజమాని పేరు మారిపోతుందని వివరించారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే మ్యుటేషన్ జరిగిపోతుందన్నారు.

# గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా అక్రమాలు




**దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు**

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది.

గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు- ఈడీ అధికారులు ప్రకటించారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు- సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు- గుర్తించింది.

మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు- వెల్లడైంది. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు.




## నేను ఏ తప్పు చేయలేదు

**పోలీసుల విచారణలో నమ్రత**

**సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ**




## అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

**ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం




హైదరాబాద్: ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని



సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు– అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు–కుంటు–న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు.. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు–, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు– మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కెటిఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత



హైదరాబాద్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీ–ఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డిహైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవా(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది.

# నేను ఏ తప్పు చేయలేదు

హైదరాబాద్:తెలుగు రాష్ట్రాల్లోసంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారించారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధించారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు– తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ– బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు– సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ
జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను శుక్రవారం పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఐదు రోజులపాటు– నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు– పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్లో సరోగసి మాటు–న శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

హైదరాబాద్: తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు– ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీ–వీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్శితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్‌కౌంటర్ మిస్టరీని కూడా బయటపెట్టారు.
కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేశారని రాజాసింగ్ తెలిపారు. నన్ను, నాతో పాటు– ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసుకెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తమని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని.. 'ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి.' అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు– మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్‌కి ఆ పోలీసే స్వయంగా 'రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు.' అని మీడియాకు లీక్ చేశారు. దీంతో టీవీల్లో ఈ వార్త వచ్చింది. దీంతో నన్ను ఎవరైతే ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో వాళ్లే ఆపేయాలని ఈ అధికారికి ఫోన్ చేశారు. అలా ఎన్‌కౌంటర్ నుంచి బయట పడ్డామని రాజాసింగ్ సంచలన విషయాలు బయటపెట్టారు.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం



నల్లగొండ: నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷–కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థ్యం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు
7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

న్యూఢిల్లీ: ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు– చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు– దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

హైదరాబాద్: సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు–డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు– పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.



నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని
హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు....సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల



న్యూఢిల్లీ:జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు– వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు– రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం

**ఆదానితో విద్యుత్ ఒప్పందాలు విరమించుకోవాలి**

**విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలి**

**ఆగస్టు 5న ఏడీ కార్యాలయం ముందు నిరసన జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు. బద్వేల్ పట్టణం స్థానిక జేవీ భవనం నందు విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను భారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు . విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు . స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న ఏడి కార్యాలయం ముందు నిరసన కార్య క్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు కార్యవర్గ సభ్యులు పివి రమణ ఇమ్మానియేల్ పడిన వెంకటరమణ పెంచలయ్య జి ఎల్ నరసింహ విజయమ్మ పట్టణ నాయకులు నాగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు...




## శ్రీకాళహస్తిలో రౌడీయిజాన్ని భూస్థాపితం చేశా :ఎమ్మెల్యే బొజ్జల

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి ఆగస్టు 1**

పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో కరపత్రాలు చేత పట్టుకుని ఏడాదిలో చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజలకు వివరించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రతి దుకాణం కెళ్ళి దుకాణ యజమాన్యులతో ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో శ్రీకాళహస్తి లో రౌడీయిజాన్ని పూర్తిగా భూస్థాపితం చేశానని, అదేవిధంగా శ్రీకాళహస్తి ఆలయంలో దళారీ వ్యవస్థను అడ్డుకట్ట వేశామని, ఆలయ అభివృద్ధి సంక్షేమం, స్కిట్ కాలేజ్ ని మళ్లీ ప్రారంభించడం, చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తిలో ఎప్పటికీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పరిపాలన లాగే ఉంటుందని తెలిపారు. శ్రీకాళహస్తి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని ఆయన అన్నారు. నాన్నలాగే ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు లభించిందన్నారు. ప్రజల సమస్యల కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ని ఏర్పాటు చేసి మండల వారీగా అధికారుల చేత పనులు చేపట్టడం లాంటివి ఏడాదిలో అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు

## వేపకంపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు రెండు నామినేషన్లు

**కారంపూడి, ఉదయం న్యూస్, ఆగస్టు 01:**



పల్నాడు జిల్లా కారంపూడి మండలం, వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి జరనున్న ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలైనట్టు సంబంధిత అధికారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి పేర్కొన్నారు. గతంలో వైఎస్సాసీపీ మద్దతుదారురాలు కొక. అక్కమ్మ ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ఆమె అనార్యోగంతో మృతి చెండటంతో వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉప ఎన్నిక వచ్చింది. ఇందులో భాగంగా శుక్రవారం టీడీపీ మద్దతుదారు బొల్లినేడి కనకదుర్గ (శ్రీనివాసరావు), బుల్నేడి హైమావతి నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం సిద్ధ లింగమూర్తి మాట్లాడుతూ, కారంపూడి మండలంలో ఎంపీటీసీ ఎన్నికకు ఇద్దరు మాత్రమే నామినేషన్ వేయడం జరిగింది అని తెలిపారు. వారి వద్ద నుండి నామినేషన్ పత్రాలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

## బద్వేల్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 32వ మున్సిపల్ వార్డులో ప్రారంభం అయినా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలిస్థానిక లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తూ, గడప గడప కు వెళ్లి ఆత్మీయం గా పలకరిస్తూ కొనసాగుతున్న కార్యక్రమంప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పెన్షన్ లు, వాటి అమలు విధానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులులి వృద్ధులు, దివ్యాంగులు, వికలాంగులు, నిరుపేదలకు భరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్న తెలుగుదేశం పార్టీ నాయకులులి

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల వ్యాప్తంగా శుక్రవారం రోజున సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామంలో ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు మనోహర్,విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి లు సచివాల సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాను వారు తెలియజేశారు. పెరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని వారు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల యందు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ రాజేశ్వరి,పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్, సచివాలయం ఉద్యోగులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి ని మర్యాదపూర్వకంగా కలిసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి నాయకులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా జమ్మలమడుగు మండలం గూడెంచెరువులో సీఎం నారా చంద్రబాబు నాయుడు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డినీ ప్రొద్దుటూరులో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకుడు రితిష్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి టిడిపి జనసేన నాయకులు కలసి పలు విషయాలపై చర్చించారు

## విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొందించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్టీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

## చెంచయ్యగారిపల్లెలో పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లె

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు,బి.మఠం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మల్లేపల్లి పంచాయతీ లోని చెంచయ్యగారిపల్లె లో శుక్రవారం ఉదయాన్నే సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులకు పింఛన్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ నెంబర్ 251 కన్వీనర్ చిలమల నాగయ్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.పెన్షన్ల పంపిణీలో మండల యువ నాయకుడు మల్లికార్జున్రెడ్డి::ఒకటో తేదీన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటి దగ్గరే పెన్షన్ తొందరగా ఈ కార్యక్రమాన్ని భీమట మండలం రేకలకుంట పంచాయతీలోని డి అగ్రహారం గ్రామంలో టిడిపి మండల యువ నాయకుడు కాణాల మల్లికార్జున ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా కలుగుతాయి 400 పెన్షన్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇల్లూరి ఓబుల్ రెడ్డి లక్ష్మిరెడ్డి లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శివం టూ శివం రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 1**

స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ మార్గము రోడ్డు నందు శుక్రవారం రెండో దశ సిమెంట్ రోడ్డు వేయుటకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మురళి ధరన్ రెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

న్యూఢిల్లీ: బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్‌ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.



# మేడారానికి రైలు మార్గం..

తెలంగాణ: మేడారానికి రైలు మార్గం వేయాలని.. అది కూడా మణుగూరు నుంచి వేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. 15 ఏళ్ల నుంచి ఈ ప్రతిపాదన ఉందని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఈటెల కోరారు. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. విజయవాడ, ఖమ్మం, కొత్తగూడం నుంచి వచ్చే వారికి ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గే అవకాశం ఉందంటున్నారు.

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. ఆ వివరాలు..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.

మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణగూరు నుంచి మేడారం వేళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా.. మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

## నగరంలో నిషేధం..!

హైదరాబాద్: హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది. దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.

గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు. అయితే ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్ వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి వస్తే నగరంలో చాలా సమస్యలు తగ్గుతాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి.. వరద సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అంటున్నారు. అలానే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మినహాయింపులు ఉంటాయని కమిషనర్ తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలోకి గ్రామాలు.. విస్తరణ దిశగా అడుగులు..!

హైదరాబాద్: సమీపంలో ప్రతిపాదిత 'ఫ్యూచర్ సిటీ' విస్తరణపై చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం, కందుకూరు మండలాల విలీనంపై ఎమ్మెల్యేలు మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ ఒక ఆధునిక, సుస్థిర పట్టణ ప్రణాళిక అని, ఇది ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఫార్మాసిటీ భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని... త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిపై తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు సమీపంలో ప్రణాళిక చేస్తున్న 'ఫ్యూచర్ సిటీ' పరిధిని విస్తరించే దిశగా కీలక చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం మండలంతో పాటు కందుకూరు మండలంలోని మిగిలిన గ్రామాలను ఈ భారీ ప్రాజెక్టులో విలీనం చేయాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)లు మంత్రి శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. మంత్రిని ఆయన నివాసంలో కలిసిన ఈ బృందం.. ప్రతిపాదన వివరాలను సమర్పించింది. దీనిపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### ఫ్యూచర్ సిటీ ప్రణాళిక..

హైదరాబాద్ 'ఫ్యూచర్ సిటీ' అనేది కేవలం ఒక గృహనిర్మాణ ప్రాజెక్టు కాదు.. ఇది భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఒక ఆధునిక, సుస్థిర పట్టణ అభివృద్ధి ప్రణాళిక. ఇందులో అధునాతన మౌలిక సదుపాయాలు, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు, వైద్య సేవలు, పారిశ్రామిక జోన్లు, పర్యావరణ అనుకూల వాతావరణం వంటివి ఉంటాయి. ఈ ప్రాజెక్టు నగరం ఆర్థిక వృద్ధికి, ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడుతుంది.

ప్రస్తుతం ఈ ఫ్యూచర్ సిటీ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదిస్తున్నారు. మహేశ్వరం, కందుకూరులోని గ్రామాలు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటం.. విశాలమైన భూమి లభ్యత, భవిష్యత్తులో నగర విస్తరణకు అవకాశం ఉండటం వంటివి ఈ ప్రతిపాదనకు ప్రధాన



కారణాలు. ఈ విలీనం జరిగితే, హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కొత్త వ్యాపారాలు, పరిశ్రమలు ఆకర్షించబడతాయి, తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

### ఫార్మాసిటీ భూముల సమస్యలు..

మరోవైపు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ, దానితో ముడిపడిన సమస్యలు కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవ కలు, కోర్టు కేసులు, ఇతర తప్పిదాలకు పరిష్కార మార్గం చూపేందుకు రెండు, మూడు రోజుల్లో అత్యున్నత సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేఎల్ఆర్ వెల్లడించారు. భూములు సేకరించి రైతులకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చక పోవడం తోనే కోర్టు కేసులు, ప్లాట్ల వివాదాలు తలెత్తాయని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లానని కేఎల్ఆర్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడం, రైతులకు న్యాయం చేయడం ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యం. ఫార్మాసిటీ వివాదాలు పరిష్కారమైతే, ఫ్యూచర్ సిటీ, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు మరింత స్పష్టత లభిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోగానే, ఫ్యూచర్ సిటీ పనులు వేగంగా చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. ఈ రకంగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత భవిష్యత్ అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయనే చెప్పుకోవచ్చు.

## మందుబాబులకు గుడ్‌న్యూస్..

## వచ్చే నెలలో నోటిఫికేషన్..!

తెలంగాణ: ప్రభుత్వం మైక్రోబ్రూవరీల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్‌కే పరిమితమైన ఈ బ్రూవరీలు ఇకపై అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు విస్తరించనున్నాయి. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి నగరాల్లోనూ మైక్రోబ్రూవరీల ఏర్పాటుకు అనుమతులు లభించనున్నాయి. త్వరలో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. దీనివల్ల క్రాఫ్ట్‌బీర్ ప్రియులకు కొత్త రుచులు అందుబాటులోకి రావడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా. మందుబాబులకు గుడ్‌న్యూస్. ప్రభుత్వం మైక్రోబ్రూవరీల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్‌కే పరిమితమైన ఈ బ్రూవరీలు ఇకపై రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు విస్తరించనున్నాయి. ఈ మేరకు నిబంధనల సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ముఖ్యంగా 2017 నుంచే వరంగల్ నుంచి దరఖాస్తులు వస్తుండటంతో.. ఇతర కార్పొరేషన్ల పరిధిలో మైక్రోబ్రూవరీలను అనుమతించాలని నిర్ణయించారు. ఆగస్టులో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నాయి.

సాధారణంగా పెద్ద వాణిజ్య బ్రూవరీల



మాదిరిగా కాకుండా, మైక్రోబ్రూవరీలలో చిన్న స్థాయిలో బీరు ఉత్పత్తి అవుతుంది. ఇవి తరచుగా కొత్త, ప్రత్యేకమైన రుచులతో 'క్రాఫ్ట్ బీర్'లను తయారు చేస్తాయి. ఈ బీర్‌ను అదే ప్రాంగణంలో లేదా స్థానికంగా విక్రయిస్తారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని 18 మైక్రోబ్రూవరీలు యువతకు, క్రాఫ్ట్‌బీర్ ప్రియులకు ప్రధాన వినోద కేంద్రాలుగా మారాయి. పండుగలు, ప్రత్యేక సీజన్ల కోసం సీజనల్ బ్రూస్‌లను తయారు చేస్తారు. కొన్ని చోట్ల బీరు తయారీ ప్రక్రియను దగ్గరగా చూసే అవకాశం కల్పిస్తారు.

తెలంగాణలో బీర్ల అమ్మకాలు ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రల కంటే ఎక్కువగా ఉన్నాయి. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, మైక్రోబ్రూవరీల విస్తరణ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, బెంగళూరులలో అధిక సంఖ్యలో మైక్రోబ్రూవరీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో కూడా వాటి సంఖ్యను పెంచడంపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించింది. జీహెచ్ఎంసీ పరిధిని దాటి ఔటర్ రింగ్ రోడ్డు లోపల వరకు అనుమతి ఇవ్వడం ద్వారా మరిన్ని బ్రూవరీలకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, ఇకపై వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రామగుండం, ఖమ్మం వంటి మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా మైక్రోబ్రూవరీలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు లభిస్తాయి. స్థానిక ఆసక్తిని బట్టి ఒక్కో కార్పొరేషన్‌లో ఒకటి కంటే ఎక్కువ బ్రూవరీలను ఏర్పాటు చేసుకోవచ్చు. త్వరలోనే ఈ విషయమై తుది నిర్ణయం తీసుకుని, కొత్త లైసెన్స్‌ల జారీకి మార్గదర్శకాలను రూపొందించే అవకాశం ఉంది. ఎక్సైజ్ శాఖ ఆగస్టులోనే దీనిపై నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిర్ణయంతో మందుబాబులకు కావాల్సిన బీర్లు దొరకటంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా.

## మహిళలకు రూ.2,500..! పోస్టాఫీస్ ఎదుట మహిళలు..



వికారాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మహాలక్ష్మి పథకంలో భాగంగా వీటిని మహిళలకు అందజేస్తారు. అయితే సర్పంచ్ ఎన్నికల కంటే ముందే మహిళల అకౌంట్లోకి డబ్బులు జమ అవుతాయనే ప్రచారం నడుస్తోంది. అయితే బ్యాంక్ అకౌంట్‌తో సంబంధం లేకుండా.. నేరుగా పోస్టాఫీస్ ఖాతాల్లో ఈ డబ్బులు జమ చేస్తారనే పుకార్లు రావడంతో వికారాబా ద్‌లో మహిళలకు పోస్టాఫీస్ ఎదుట బారులు తీరారు.

### పోస్టాఫీస్‌ఎదుట క్యూ కట్టిన మహిళలు

వికారాబాద్ జిల్లాలోని పరిగిలో ఓ సంఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వం నుండి మహిళలకు నెలకు రూ. 2,500 లభిస్తుందని అందిన పుకార్లతో.. పెద్ద సంఖ్యలో మహిళలు పోస్ట్ ఆఫీస్ ముందు బారులు తీరారు. ఈ వార్త ఎక్కడి నుండి వచ్చిందో స్పష్టంగా తెలియకపోయినా.. ఒకరి నుండి ఒకరికి సమాచారం వ్యాపించడంతో వేలాది మంది మహిళలు పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. ఇది అధికారులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది.

### పుకారు గుట్టు రట్టు..

పోస్ట్ ఆఫీస్‌కు వచ్చిన మహిళల రద్దీని చూసి పోస్ట్ ఆఫీస్ మేనేజర్ ఆశ్చర్యపోయారు. తమకు అలాంటి ఎలాంటి సమాచారం అందలేదని.. అసలు ఈ విషయం మీకు ఎవరు చెప్పారని ఆయన మహిళలను ప్రశ్నించారు. దీనికి బదులుగా.. 'ఒకరి నుంచి మరొకరికి సమాచారం వచ్చిందని, అందుకే తాము వచ్చామని' మహిళలు సమాధానం ఇచ్చారు.

### గతంలో కూడా ఇలాంటి ఘటనలు..

గతంలో వరంగల్ జిల్లాలో కూడా ఇలాంటిదే ఒక పుకారు వ్యాపించి, వందలాది మంది మహిళలు పోస్ట్ ఆఫీస్ వద్ద గుమిగూడారు. ప్రభుత్వం ఏదో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, దానికింద డబ్బులు పంపిణీ చేస్తున్నారని అప్పట్లో వార్తలు వ్యాపించాయి. చాలావరకు సోషల్ మీడియాలో.. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులలో ఇలాంటి సమాచారం వేగంగా వ్యాపిస్తుంది. విశ్వసనీయత లేని సందేశాలు, షేర్‌లు, ఫార్వార్డ్‌లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి.

### ప్రభుత్వ పథకాలపై అవగాహన లోపం..

ఈ సంఘటనలు ప్రజలలో.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలపై సరైన అవగాహన లేకపోవడాన్ని స్పష్టం చేస్తాయి. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు, దాని అమలు ప్రక్రియ, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి వివరాలను ప్రభుత్వం పత్రికా ప్రకటనల ద్వారా.. అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా, మీడియా ద్వారా స్పష్టంగా తెలియజేస్తుంది. అయితే.. ఈ సమాచారం అందరికీ చేరకపోవడం, ప్రజలు అనధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని సులభంగా నమ్మడం వంటివి ఇలాంటి గందరగోళాలకు దారితీస్తాయి. వీటిపై జాగ్రత్తగా ఉండాలని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.

## ఆ కార్మికులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు..

తెలంగాణ: పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇళ్లు మంజూరు చేయిస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయింపులో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరతానని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ప్రారంభించిన మంత్రి, ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతిటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం అవన్ని వివిధ దశల్లో ఉన్నాయి. ఇదిలా ఉంటే మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు.

జాతీయ వెట్టి చాకిరీ విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బుధవారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. అలానే వెట్టి చాకిరి,



అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 8069 434343ను మంత్రి వివేక్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు.. ప్రతి సంవత్సరం 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తుంది. వీటిల్లో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరతాను అని చెప్పుకొచ్చారు. అలానే కార్మికులు వారి ఇండ్ల జాబితా ఇస్తే, ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలతో మాట్లాడి వారందరికి ఇళ్లు వచ్చేలా చూస్తానని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే పని చేసుకునే ధైర్యం వస్తుందన్నారు.

అలానే వెట్టి చాకిరి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి అభిప్రాయపడ్డారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులంతా ఒక సమావేశం ఏర్పాటు చేస్తే.. తాను సీఎంను ఆ సభకు ఆహ్వానిస్తానని చెప్పారు. వెట్టి చాకిరి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తేనే.. రెవెన్యూ సహా ఇతర శాఖల అధికారులకి దీనిపై అవగాహన వస్తుందని.. అప్పుడు వారు సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఈ సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.

మన సమాజంలో కొన్ని దశాబ్దాల క్రితమే వెట్టి చాకిరిని నిషేధించినా.. ఇప్పటికీ కొనసాగడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇక నుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు.

## 13 ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో పెళ్లి..

రంగారెడ్డి: జిల్లా నందిగామలో దారుణం చోటు చేసుకుంది. పేదరికం కారణంగా 13 ఏళ్ల బాలికకు ఆమె తల్లి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలనే ఆశతో ఆ బాలిక ధైర్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. పోలీసులు వెంటనే స్పందించి బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రస్తుతం బాలికను రెస్క్యూ హోమ్‌కు తరలించారు.

ఆటపాటలతో, అల్లరితో గడిచిపోవాల్సిన వయసు. పుస్తకాల ప్రపంచంలో విహరిస్తూ.. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనాల్సిన సమయం. కానీ పేదరికం ఆ పసి జీవితాన్ని నరక కూపంలోకి నెట్టేసింది. ఒక తల్లి తన పేదరికాన్ని గెలిపించుకోవాలని.. 13 ఏళ్ల కూతురి కలను చెరిపేసి 40 ఏళ్ల



వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలన్న బలమైన ఆకాంక్షే ఆ బాలికకు ధైర్యం ఇచ్చి తన జీవితాన్ని తనే మార్చుకునేలా చేసింది. తన జీవితంపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నించిన వారందరినీ ఎదిరించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. తల్లి బలవంతాన్ని, సమాజ కట్టుబాట్లను ధైర్యంగా ఎదిరించి తన చదువుకై పోరాటం చేసి నరకం నుంచి బయటపడింది.

రంగారెడ్డి జిల్లా నందిగామకు చెందిన ఒక మహిళకు భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా.. ఆమె తన 8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల కుమార్తెకు పెళ్లి చేయాలని నిశ్చయించుకుంది. ఈ క్రమంలో ఓ మధ్యవర్తి సాయంతో 40 ఏళ్ల వ్యక్తికి ఆస్తి ఉందని చెప్పి బాలికతో పెళ్లిని కుదిర్చారు. మే 28న బాలిక ఇష్టానికి వ్యతిరేకంగా ఓ దేవాలయంలో బలవంతంగా బాల్య వివాహం జరిపించారు.అయితే తనకు పెళ్లి ఇష్టం లేదని, చదువుకోవాలని ఉందని ఆ బాలిక తన మనసులో బాధను స్నేహితులకు చెప్పుకుంది. ధైర్యం చేసి తన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించి మొత్తం విషయాన్ని వివరించింది.

బాలిక ఆవేదనను విన్న ప్రధానోపాధ్యాయుడు వెంటనే ఆమెను నందిగామ తహసీల్దార్ వద్దకు తీసుకెళ్లారు. తహసీల్దార్ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆమె తల్లి, బాలికను పెళ్లి చేసుకున్న చేవెళ్ల మండలం కందవాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్, పెళ్లి కుదిర్చిన మధ్యవర్తి, వివాహం జరిపిన పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం 2006 కింద కేసు నమోదు చేశారు. అనంతరం బాలికను రక్షించి రెస్క్యూ హోమ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాలికను పెళ్లి చేసుకున్న శ్రీనివాస్ గౌడ్‌పై స్థానికులు మండిపడుతున్నారు. కూతురి వయస్సున్న అమ్మాయిని ఎలా పెళ్లి చేసుకున్నాడని ఫైరవుతున్నాయి. అతడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# సంక్షేమ హాస్టల్లో వసతులను మెరుగుపరచాలి

**రాయచోటి, ఆగస్టు01: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో నెలకొన్న పారిశుధ్య, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించింది.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు గత నాలుగు రోజులుగా సంక్షేమ హాస్టల్ల బాట పేరుతో జిల్లా వ్యాప్తంగా అనేక వసతి గృహాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల అధ్యయన నివేదికను జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జంగం రెడ్డి కిషోర్ దాస్ మాట్లాడుతూజిల్లాలోని చాలా హాస్టళ్లలో పారిశుధ్య పరిస్థితులు అత్యంత దిగజారిన స్థితిలో ఉన్నాయి. తాగునీటి సమస్యలు, నేలపై నిద్రించాల్సిన పరిస్థితులు, దోమల దాడులతో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికీ చాలా హాస్టళ్లలో దుప్పట్లు, దోమతెరలు పంపిణీ కాలేదు. మరుగుదొడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. తలుపులు లేని మరుగుదొడ్లు, నానా అవస్థలుఇవన్నీ విద్యార్థుల విద్యాభ్యాసంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి." అని తెలిపారు. అలానే "నిధుల కొరత కారణంగా మెనూ అమలు కావడం లేదు. పురుగులున్న బియ్యంతో వండిన అన్నం, కుళ్లిన కూరగాయలతో తయారుచేసిన కర్రీ వంటివి విద్యార్థుల ఆరోగ్యాన్ని హానిచేస్తున్నాయి. ఫలితంగా ఆహారం తిన్న విద్యార్థులు తరచూ విషజ్వరాలు, వాంతులు, విరేచనాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. అంతేగాక కాస్మొటిక్స్ ఛార్జీలు అందకపోవడం వల్ల వ్యక్తిగత పరిశుభ్రత కూడా ప్రశ్నార్ధకమవుతోంది." అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్యానికి విద్యార్థుల ఆరోగ్యం బలవుతున్న నేపథ్యంలో, విద్యార్థి విభాగం ఈ ప్రధాన డిమాండ్లను కలెక్టర్‌కు వినతిపత్రంగా సమర్పించింది:ప్రధాన డిమాండ్లు:మెస్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు తక్షణమే విడుదల చేయాలి.అవసరమైన మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి.శిథిలావస్థకు చేరిన హాస్టళ్లకు మరమ్మతుల నిధులు కేటాయించాలి.గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి.హాస్టల్ వార్డెన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి.జిల్లా విద్యాశాఖ అధికారులు వారానికి ఒకరోజు హాస్టళ్లలో బస చేయాలి.పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలి.ప్రతి నెల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు వసంతం మణికంఠ రెడ్డి రాజంపేట విచారణ విభాగం అధ్యక్షుడు అబ్దుల్లా ఖాన్, పీలేరు అధ్యక్షుడులోకనాథం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ రాష్ట్ర కార్యదర్శి హేమంత్, బీసీ విభాగంనాయకులుశివకుమార్
బాబు గౌడ్లి రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఫయాజ్ ,జిల్లా కార్యదర్శులు అంజద్ భాషాశివకుమార్
,జీవన్ తదితరులు పాల్గొన్నారు.కలెక్టర్కు వినతి పత్రం అందిస్తున్న వైకాపా విద్యార్థి విభాగం నాయకులు

# మేనేజ్మెంట్ ఫలితాల్లో సాయి విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**రాయచోటి ఆగస్టు 01: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లా రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం (ఎంబీఏ) విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేషమైన విజయాన్ని అందుకున్నారు. ఇటీవల యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, అగ్ర స్థానాల్లో నిలిచారు.ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ,బి. అమృత 85 శాతం మార్కులతో ప్రథమ ర్యాంకు,ఎస్. రుమానా 81.62 శాతం మార్కులతో ద్వితీయ ర్యాంకు,
డి. శ్రావణి 81.12 శాతం మార్కులతో తృతీయ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగాములుగా నిలిచారని వెల్లడించారు. ఈ ఘన విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత మరియు కళాశాల కల్పిస్తున్న విద్యా మౌలిక వసతుల ఫలితమని పేర్కొన్నారు. ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ శిక్షణలు మరియు పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులకు పఠనంలో అంకితభావం, క్రమశిక్షణ అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం సాధించడానికి కృషి తప్పనిసరి అని, ఈ విజయవంతమైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా ఉత్తమ ఫలితాల సాధనకు ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకట రమణ, మేనేజ్మెంట్ విభాగాధిపతి



కొత్తపల్లి ఇంతియాజ్, ఇతర అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. వారు మేనేజ్మెంట్ విభాగ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా తీసుకెళ్లే దిశగా కొనసాగుతామని పేర్కొన్నారు.శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికప్పుడు విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో ముందుండి, విద్యార్థుల భవిష్యత్తుకు మేలైన వేదికగా నిలుస్తోందని,ఈ విద్యా సంస్థలో విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యవృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాల కలిగినవారిగా తీర్చిదిద్దబడుతున్నారని తెలిపారు.

# పెన్షన్‌ను లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పంపిణీ

**ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ,జిల్లా కలెక్టర్ రంజిత్ భాష.**

**ఇంటిగ్రేడ్ టమోటో జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులను పరిశీలన**

**దూదకొండ గ్రామంలో జిల్లా**

**పరిషత్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ**

**పందికోన రిజర్వాయర్ ను కలెక్టర్ పరిశీలన**

**పందికొన రిజర్వాయర్ పెండింగ్ పనుల కోసం 250 కోట్ల పనులు**

**ఆకస్మికంగా పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ**

**పత్తికొండ నూర్ :(ఉదయంన్యూస్)**

పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో వితంతువులకు నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ ను లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష. అనంతరం కనకదిన్నె గ్రామం వద్ద నిర్మిస్తున్న ఇంటిగ్రేడ్ టమోటో జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులను కలెక్టర్ రంజిత్ భాష ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ పరిశీలించారు. రైతులకు ఈ సీజన్లోనే టమోటో పరిశ్రమను అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు కలెక్టర్ ఆదేశించారు. మూడు నెలలలోని జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. దూదకొండ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్. ఆరవ







తరగతిలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్. పిల్లలకు ఉపాధ్యాయులు మంచి విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పందికోన రిజర్వాయర్ ను కలెక్టర్ పరిశీలించారు. పందికొన రిజర్వాయర్ పెండింగ్ పనుల కోసం 250 కోట్ల పనులు పూర్తి చేసి 1.8 టిఎంసిల నీళ్లు రిజర్వాయర్లో
నిలువ ఉండేటట్లు
చేస్తామన్నారు. కుడి ఎడమ కాలువల ద్వారా రైతులకు సాగునీరు, పత్తికొండ మండల పరిధిలోని గ్రామాలకు తాగునీరు అందిస్తామన్నారు. పందికోన నుండి పత్తికొండ బయలుదేరిన కలెక్టర్ ఆకస్మికంగా పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భరత్ నాయక్ , ఎమ్మార్వో హుస్సేన్ సాహెబ్, ఎంపీడీవో కవిత రెవెన్యూ అధికారులు మండల అధికారులు, హెచ్ఎంఎస్ కెనాల్ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తోక జాడించే వారి తోకలు కత్తరిస్తా...

**ఆటోలో ప్రయాణించి అబ్బుర పరిచిన ముఖ్యమంత్రి**

**జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు ..**

**కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభిస్తాం**

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

తోక జాడించే వారి తోకలు కత్తిరిస్తానని శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరిక జారీ చేశారు . అదేవిధంగా కడప జిల్లాలో ఉక్కు ప్లాంట్ పరిశ్రమను త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు . అంతకుముందు చంద్రబాబు నాయుడు గారు ఎలిప్యాడ్ ప్రాంతం నుండి ఆటోలో ప్రయాణిస్తూ ప్రజలందరినీ అబ్బుర పరిచారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు.. సందర్భంగా మాట్లాడుతూవితండవాదం చేయడంలో వైసీపీ ముందుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.మహిళా ఎమ్మెల్యేను దూషించిన వారిని జగన్ పరామర్శించారని, జగన్ లాంటి నాయకులు మనకు అవసరమా అని-చంద్రబాబు ప్రశ్నించారు.తోకజాడించే వారి తోకలు కత్తిరించడానికి వెనుకాడనని ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు హెచ్చరిక జారీ చేశారు. పేదలకు ఏడాదికి రూ.32,146కోట్ల పెన్షన్లు ఇస్తున్నామన్నారు.ఇంతకంటే గొప్ప కార్యక్రమం ఏమైనా ఉంటుందా అని చంద్రబాబు అన్నారు.
త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభిస్తా



మనీఎమ్మెల్యే చనిపోయారు..ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం ఇచ్చాం..అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లా లో 7 సీట్లు గెలిపించామనీ ముఖ్యమంత్రి తెలిపారు. అయితే వచ్చే శాసనసభ ఎన్నికలలో ఉమ్మడి కడప జిల్లాలోఈసారి పదికి పది సీట్లు గెలిపిస్తారని అనిపిస్తోంద ని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం విశేషం.ఎన్టీఆర్ ఆలోచనతోనే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు.. ప్రారంభమయ్యాయని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రూ.3800 కోట్లతో హంద్రీనీవా పనులుచేపట్టామని-చంద్రబాబు తెలిపారు.సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు ఉండదనిరాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి-చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు బుల్లెట్ ప్రూఫ్ కారు వదిలి ఆటోవాలాలో సామాన్య ప్రజల్లో ఒకడిలా వెళ్తూ ప్రజలు ముక్కున వేలు వేసుకునేలా అబ్బురపరిచారు. ప్రజల కోసం ప్రజల మధ్య ముఖ్యమంత్రి గారు అంటూ ప్రజలు కేరింతలు కొట్టారు శుక్రవారం జిల్లాలోని జమ్మల మడుగు నియోజకవర్గంలోని అదే మండలంలో ఉన్న గూడెం చెరువులో ప్రజా వేదిక వద్దకు ఆటోలో ప్రయాణించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తో పాటు ఇన్చార్జి మంత్రి సవిత ఇతర మంత్రులు జిల్లాలోని శాసనసభ్యులు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు ఇతర చైర్మన్లు జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలు జిల్లాలోని అన్ని శాఖల సంబంధించిన ఉన్నతాధికారులు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల లో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమం

## పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 01:**

పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పిడుగురాళ్ల పట్టణంలోని 2వ సచివాలయం (2వ వార్డు మరియు 3వ వార్డు)లోని మరియు 3వ సచివాలయం (4వ వార్డు మరియు 5వ వార్డు) లోని వితంతువు (స్పౌజు) పింఛన్(కొత్త) లబ్దిదారులకు మరియు వివిధ రకాల ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారుల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 2వ సచివాలయం (2వ వార్డు మరియు 3వ వార్డు)లోని మరియు 3వ సచివాలయం (4వ వార్డు మరియు 5వ వార్డు)లోని వితంతువు పింఛన్,(కొత్త) లబ్దిదారులకు మరియు వివిధ రకాల ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. అనంతరం యరపతినేని మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు, పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరాస్వామి, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హొదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం జరిగింది.

# శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేకంలో పాల్గొన్న దారపనేని, రాయవరపు, పెండ్యాల

**ఉదయం, కనిగిరి- ప్రతినిధి**



నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ తిరుపతి, తిరుమల వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో రెండవ శ్రావణ శుక్రవారం, నారసింహ వ్రతం సందర్భాన్ని పురస్కరించుకొని రాయవరపు వెంకటరత్నం, లక్ష్మీదేవి దంపతులు వారి మనవడు శివాన్ష్ జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం జరిపించారు. ఈ అభిషేకం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు పాల్గొని స్వామివారి అభిషేకం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభిషేకం కార్యక్రమంలో కాకొల్లు వారి పల్లె గ్రామస్తులు, కాకొల్లు గణేశ్వర రావు, గడిపూటి మురళి, దుగ్గినేని రామయ్య, శింగమనేని రవి దంపతులు, కాకొల్లు అంకయ్య దంపతులు, రాయవరపు వెంగమ్మ, వరమ్మ కాకొల్లు విజయ, పువ్వాడి జయమ్మ, శారద, మన్నెం విశ్వనాథ్, వేమూరి సురేష్ దంపతులు, దుగ్గినేని విజయ, శ్యామల, పులివర్తి శ్రీ లక్ష్మీ నారాయణమ్మ, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి) గురువయ్య, మట్లే రాహుల్ యాదవ్, యర సింగ్ రాయడు స్వామివారి అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సబ్సిడీ డ్రోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల మండలంలోని గుటు పల్లె గ్రామంలో డోన్ నియోజవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఆయన రైతులకు వ్యవసాయ డ్రోన్ ను 80 శాతం సబ్సిడీతో రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన డ్రోను పనితీరును గమనించి, రైతులు డ్రోన్ ఉపయోగించడంపై శిక్షణ తీసుకొని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ.డి సునీత, బేతంచర్ల మండలం వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రెడ్డి అందులో పాల్గొన్నారు.

# సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే: కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల మండల పరిధిలోని గోటు పల్లె, హుస్సేనాపురం, రహిమాన్ పురం, నాగమళ్ళకుంట గ్రామాలలో శుక్రవారం నాడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను అందించారు. అదేవిధంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా విడుదలైన వితంతు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

# కోతిరాళ్ల గ్రామంలో 3 డెంగ్యూ కేసులు నమోదు

**పత్తికొండ నూర్:(ఉదయం న్యూస్)**



పత్తికొండ మండలం కోతి రాళ్ల గ్రామంలో రెండు డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులు కోతి రాళ్ల గ్రామానికి చెందిన వినోద్ (8) అరవింద్ (7) కు నమోదు అయ్యాయి. దీంతో గ్రామం ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామం లో ఎక్కడ చూసినా మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణకు మున్సిపాలిటీ అధికారులు ఫాగింగ్ చేయడం లేదని వెంటనే దోమల నివారణ చేపట్టి డెంగ్యూ భారీ నుంచి కాపాడాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు. రెండు డెంగు కేసులు నమోదయాన్ని తెలిసిన వెంటనే శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే, యాంటీ లార్వా ఆపరేషన్స్ నిర్వహించారు. రసాయనాలను పిచికారీ చేయగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు దోమ లు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ , వైద్య, ఆరోగ్యశాఖ, సిబ్బంది పాల్గొన్నారు.

# 7.5 కోట్లు కూడబెట్టిన బిచ్చగాడు.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ముంబైలో 40 ఏళ్లుగా బిచ్చమెత్తుకున్న భరత్ జైన్ 7.5 కోట్ల సంపదతో అందరినీ ఆశ్చర్యపరిచారు. తెలివైన పొదుపు, పెట్టుబడులతో ఈ మొత్తాన్ని కూడబెట్టారని తెలిసింది. సాధారణంగా బిచ్చగాళ్ళు నిరుపేదలని భావించినప్పటికీ,జైన్కు ప్లాట్లు, షాపులు ఉన్నాయని,వాటి ద్వారా అద్దె ఆదాయం కూడా వస్తుందని తేలింది.ఈ అసాధారణ కథనం దేశవ్యాప్తంగా సామాజిక వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది.

## డాక్టర్ నమ్రత రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు?

అక్రమాలకు పాల్పడినట్టు ఒప్పుకున్న డా. నమ్రత

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సరోగసి పేరిట దంపతులను మోసం చేసినట్టు అంగీకారండీఎన్ఏ పరీక్ష చేయడంతో బయటపడ్డ సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ మోసం?

రాజస్థాన్ దంపతులను బెదిరించిన నమ్రత కుమారుడు.డా.నమ్రతకు సహకరించిన గాంధీ ఆస్పత్రి డాక్టర్ సదానందం.నమ్రతకు ఏపీలో కొందరు ఏఎన్ఎం, ల సహకారండబ్బులు ఆశ చూపించడంతో గిరిజన ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకొచ్చిన ఏఎన్ఎం లు.

# రెగ్యులర్ ప్రిన్సిపల్ కేటాయించండి.

ఆర్ జెడ్ కి ఎస్ఎఫ్ఐ వినతి

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



మైదుకూరు పట్టణంలోని ఉర్దూ జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపల్ కేటాయించి కళాశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని కడప జిల్లా ఇంటర్మీడియట్ ఆర్ జెడి సురేష్ కి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆర్ జెడి కార్యాలయంలో వినతి.అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి పది సంవత్సరాలు పూర్తయిన కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపల్ లేక చాలా ఇబ్బందులు విద్యార్థులు,అక్కడున్న అధ్యాపకులు ఎదుర్కొంటున్నారు అని,ఇన్చార్జి ప్రిన్సిపల్ ల కారణంగా కళాశాల అకాడమిక్ విధానాన్ని సరిగా నిర్వహించలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కావున వెంటనే మైదుకూరు పట్టణంలో ఉన్న ఉర్దూ జూనియర్ రెగ్యులర్ ప్రిన్సిపల్ నియమించాలని కోరారు.ఇప్పుడున్న ఇన్చార్జి ప్రిన్సిపల్ రెగ్యులర్ పోస్ట్ వేంపల్లి ఉర్దూ జూనియర్ కళాశాలకు ఉండగా ఆయన అన్నమయ్య జిల్లా వృత్తి విద్య కోర్సు కు సంబంధించి జిల్లా విద్య శాఖ అధికారిగాను,మైదుకూరు పట్టణం ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్నందు కారణంగా మైదుకూరు ఉర్దూ జూనియర్ కళాశాలలో విధులకు సరిగా హాజరు కాలేకపోతున్నాడని కావున కొత్త ప్రిన్సిపాల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మైదుకూరు పట్టణంలో ఉర్దూ జూనియర్ కళాశాలలో ఉర్దూగే కాకుండా అన్ని రకాల విద్యార్థులకు కోర్సులో అందుబాటులో ఉంచి జనరల్ జూనియర్ కళాశాల గా ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని మైదుకూరు పట్టణంలో ప్రభుత్వ/ ఎయిడేడ్ జూనియర్ కళాశాల కానీ లేకపోవడంతో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు అని అన్నారు.కావున ఉర్దూ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కల్పించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని కోర్సులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు నోట్స్ లు,లాబ్ మెటీరియల్స్,మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ ఉన్న కారణంగా పేద బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు మైదుకూరు పట్టణంలోని జూనియర్ కళాశాల లేకపోవడంతో దుర్వినియోగం అవుతున్నదని కావున వెంటనే ఉర్దూ జూనియర్ కళాశాలలో అన్ని రకాల విద్యార్థులకు అడ్మిషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరాను.ఆర్ జె డి స్పందిస్తూ మీరు తెలిపిన సమస్యలను పై అధికారులు తెలియదు చేసి పరిష్కారం చూపుతాము అని అన్నారు.

# హైమాస్ట్ లైట్లను, సీసీ కెమెరాలు

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి పట్టణ శివారు పెబ్బేర్ రోడ్డు మెడికల్ కాలేజ్ , వే సైడ్ మార్కెట్, కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు, సీసీ కెమెరాలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా ఎస్పీ రావులగిరిధర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులోని ఈ కూడలిలో హైమాస్ట లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థుల తోపాటు పట్టణ వాసులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఒక్క సీసీ కెమెరా వంద నిఘా నేత్రాలతో సమానమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, DSP వెంకటేశ్వర్లు, %PCC% సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇటిక్యాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన బాలిరెడ్డి, శివప్రసాద్ రెడ్డి...

కొలిమిగుండ్ల ఆగస్టు 01(ఉదయం న్యూస్):

కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం నాడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఇటిక్యాల బాలిరెడ్డి, ఆయన తనయుడు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మరియు నూతన పెన్షన్లను లబ్ధిదారులకు వారు పంపిణీ చేశారు. మూడు వేల నుండి 4000 రూపాయల వరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని ఏ రాష్ట్రంలో 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వలేదని ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే అది కూడా కూటమి ప్రభుత్వంలోనే పెన్షన్ లబ్ధిదారులకు 4000 రూపాయలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని ఇటీక్యాల టిడిపి నాయకుడు బాలిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలంలో

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు:

బెజ్జంకి ప్రతినిధి, ఉదయం న్యూస్




మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 10.15 అయిన కూడా స్టాఫ్ నర్స్ లక్ష్మీ, అటెంటర్ తప్ప ఆసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సమాజానికి రాని రోజుల్లో కంప్లైంట్ రాసి డిఎం అండ్ హెచ్ ఓ కి పంపించి సమయానికి రాని వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మండలంలో పలు గ్రామాల్లో ఏఎన్ఎం సిబ్బంది ఫీలింగ్ కి వెళ్లారని తెలుపగా ఇతర అధికారులతో ఫోన్ మాట్లాడి ఎంక్వైరీ చెయ్యాలని తెలిపారు. కుక్క కాటు ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ వైద్యం బాగా చేస్తున్నారా సమయానికి వస్తున్నారా అనే విషయాలను ఆరా తియ్యగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని నివారణ ఇంజక్షన్ వేయాలని నర్సుని ఆదేశించారు. అటెండర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెరుగైన వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు అందించి ఎరువుల వివరాలను ఆరా తీశారు. కేంద్రంలో బోర్డుపై రోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని యజమాని మధు కి తెలిపారు. రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ రైతులకు భూమి ప్రకారము ఎరువుల అందజేయాలని ఇష్టానుసారంగా ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టాక్ రికార్డు రాయడంలో పలు సూచనలు చేశారు. గోదాంలో ఎరువులు పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ లో ఉన్న వివరాలకు మ్యాచ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మసీ రిజిస్ట్రీ ఎన్ని చేశారని ఆరా తీసి పూర్తిచేయాలని ఏఈఓ కి తెలిపారు. స్టాకు గోదాం లో ఎరువులు సేల్స్ రిజిస్టర్ పూర్తి సమాచారాన్ని తీసుకురావాలని ఏడిఏ కి తెలిపారు.

మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 73 శాంక్షన్ కి 59 గ్రౌండింగ్ అయ్యాయని సెక్రటరీ తెలిపారు. నిర్మాణం లో కల్లూరు మంజుల, బండి పల్లి మానేవ్వ, బండిపల్లి రాజవ్వ, బండి పల్లి లక్ష్మీ ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేస్తే అంతే వేగంగా మీ అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. బేసిపేట్ పూర్తయినా కూడా పేమెంట్ రాలేదని లబ్ధిదారులు అడగగా, సెక్రటరీ బ్యాంక్ అకౌంట్ లో సాంకేతిక ప్రాబ్లం ఉందని, దానికి ఈ కేవైసీ చేసుకుంటే త్వరగా పేమెంట్ కి ఎలాంటి ఇబ్బంది కలగదని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అలాగే ఇందిరమ్మ నిర్మాణాల వలన నిర్మాణం సామాగ్రి కి రేట్లు ఎక్కువ పెంచారని లబ్ధిదారులు తెలుపగా తాసిల్దార్, ఎంపీడీవో పలు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి ధరలను స్థిరీకరణ చేయాల్సిందిగా ఆదేశించారు.

కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ సౌజన్య, ఎంపీవో తదితరులు ఉన్నారు.

# ఖైరతాబాద్ నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభం చేశాం:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాంతెలంగాణ లోని 32 జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుంది.హైదరాబాద్ జిల్లాలో సివిల్ సప్లైస్, జీహెచ్ ఎంసీ సమన్వయం తో రేషన్ కార్డులు ఇస్తున్నాంరేషన్ కార్డులు పొందుతున్న వారందరికీ శుభాకాంక్షలు.

గతంలో దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేకుండేపెద్దలకే పరిమితమైన సన్న బియ్యం ఇప్పుడు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.

గతంలో 5 లక్షల రేషన్ కార్డులు తొలగించారుగత 10 సంవత్సరాలుగా లక్షలాది మంది రేషన్ కార్డులు అడిగారు. ఒక్కటి ఇవ్వలేదుఅప్లికేషన్ పెట్టుకోగానే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.

ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాంగతంలో ఉప్పల్ లో పని చేస్తుంటే కొల్లూరు లో ఇల్లు ఉంటే ప్రజలకు ఎలా ఉపయోగా పడుతుంది.ఉన్న చోటే ఇల్లు ఇవ్వాలనిహైదరాబాద్ లో 55,378 రేషన్ కార్డులు కొత్తగా ఇస్తున్నాం..ఫలితంగా 3,79,249 రేషన్ కార్డులు అయ్యాయి.లబ్ధిదారుల సంఖ్య 23,61,440 లక్షల నుండి 27,40,689 లక్షలకు పెరిగింది:ఖైరతాబాద్ నియోజకవర్గంలో 1953 కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుండగా 7435 మందికి కొత్తగా రేషన్ కార్డు లబ్దిదారులు అయ్యారు.ఖైరతాబాద్ నియోజకవర్గంలో మొత్తం 35648 నుండి 37601 కి పెరిగాయి. లబ్ధిదారుల సంఖ్య 1,07.087 నుండి 1,20,974 కి పెరిగిందిఈ నియోజకవర్గంలో ఇంకా 4898 కొత్త రేషన్ కార్డులు పరిశీలించాల్సి ఉంటుందిప్రజా సమస్యలు వినడం మా బాధ్యత వాటిని పరిష్కారం చేయడం మా ప్రభుత్వ బాధ్యత.ఆర్థిక సంక్షోభం ఉన్న ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నాంతెలంగాణ వ్యాప్తంగా అర్హత కలిగిన అందరికీహుస్నాబాద్ నియోజకవర్గంలో 1200 డబుల్ బెడ్ రూం సంక్షన్ చేస్తే 200 ఇల్లు ఇచ్చారు.మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాంహైదరాబాద్ ఇళ్ల నిర్మాణానికి ఒక పాలసీ తీసుకుంటాం మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## సంక్షేమ హాస్టల్ లను సబ్ కలెక్టర్ గారు ప్రజా ప్రతినిధులు కూడా తనిఖీలు చేయాలి




ఆదోని డివిజన్ లో SC, BC సాంఘిక సంక్షేమ హాస్టల్ లను సబ్ కలెక్టర్ గారు ప్రజా ప్రతినిధులు కూడా తనిఖీలు చేయాలి, హాస్టల్ లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవాలని DSF విద్యార్థి సంఘంగా డిమాండ్ అనంతరం ఆర్ట్స్ కళాశాలలో లైబ్రరీ దగ్గర ప్రెస్ మీట్......... కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్) డి ఎస్ ఎఫ్,డివిజన్ అధ్యక్షుడు చిన్న మండల అధ్యక్షుడు దానిల్ మాట్లాడుతూ..... ఆదోని డివిజన్ లో SC, BC సాంఘిక సంక్షేమ హాస్టల్ లో అధికారులు తనిఖీలు చేపట్టాలని DSFవిద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాయి... కొన్ని హాస్టల్ లో వాటర్ ఫెసిలిటీస్ గాని మెనూ ప్రకారం గా అన్నం పెట్టకపోవడం గాని ఇలా కొన్ని హాస్టల్లో జరుగుతున్నాయి.. విద్యార్థులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది.. కావున విద్యార్థులకు నాణ్యత మైన భోజనం అందించాలి అలాగే హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.. ఒకసారి అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థుల వైపు కన్నెత్తి చూసి హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు ఏమున్నా యని తెలుసుకోవాలని మరొక్కసారి తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు వినోద్ కిరణ్ రమేష్ అభిరామ్ జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 5న విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి.



ఉదయం న్యూస్ :దేవనకొండ ఆగస్టు 01

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రధానితో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఈనెల 5న విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, బి. వీరశేఖర్ లు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల రాష్ట్ర సమితి పిలుపు మేరకు దేవనకొండ సిపిఐ కార్యాలయం నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయలు భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని అవసరమైతే పగలగొట్టాలని సూచించారని తెలిపారు. అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్ బారాలను ప్రజలపై మోపారు, గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు ఉపసంహరించుకోవాలని, అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్ల పై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడంలో భాగంగా ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరిగింది. కావున ఈ ధర్నాలో ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు, సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు వి. రాజశేఖర్,ఎమ్. అశోక్, వ్యకాస మండల నాయకులు యెస్. ఎమ్. యూసుఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్. రామాంజి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్, ప్రజాసంఘాల నాయకులు అబ్బాస్, మద్దిలేటి, కోదండ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జేపీసీ తెలంగాణ

ఉదయం న్యూస్



అన్ని రంగాలలో వాటా కోసంఈ నెల 12న జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి రాయబండి పాండురంగ చారిచైర్మన్విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయంగా అన్ని రంగాల్లో మా వాటా మాకు కావాల్సిందేనని విశ్వకర్మ జేపీసీ చైర్మన్ రాయబండి పాండురంగ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం రాయబండి పాండురంగ చారి మాట్లాడుతూ విశ్వకర్మ లేని ఉద్యమం లేదు, దేశ రాష్ట్ర సంపదలో కమ్మరం వడ్రంగం కంచరం శిలా శిల్పి స్వర్ణకారుల పంచదాయి లు అగ్ర భాగాన సంపద సృష్టిస్తే వికేంద్రీకరణలో మాత్రం శూన్యం చేసిన పాపం పాలకులదే నని ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని అసెంబ్లీలో ఆవరణలో ఏర్పాటు చేయాలని తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్బండ్ పై వెంటనే ప్రతిష్టించాలని విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీ కార్పొరేషన్ లో జనాభా ప్రాతిపదిక నిధులు కేటాయించి పాలకమండలి వెంటనే ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనానికి 10 కోట్లు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని జరగబోయే స్థానిక ఎన్నికల్లో మా వాటా మాకు కేటాయించాలని వలసవాదులు మార్వాడి గుజరాత్ రాజస్థాన్ వ్యాపారాలను తెలంగాణ లో రద్దు చేయాలని తదితర అంశాలతో ఈ పాదయాత్రకు రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున హాజరవుతున్నారని, ఇప్పటికైనా సవ తి తల్లిప్రేమ కాకుండా కన్నతల్లి ప్రేమ చూపించి మా డిమాండ్స్ నెరవేర్చాలని, లేని పక్షంలో విశ్వకర్మజేపీసీ ఆధ్వర్యంలోపాదయాత్ర ద్వారా మా హక్కులు సాధించుకుంటామని పాండరంగాచారి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ జేపీసీ నాయకులు నారోజు కుమారస్వామి కొత్తోజు సంతోష్ చారి శ్రీరామోజు బాల నరసింహ చారి మారోజు రామాచారి పోలోజు స్వామి చారి పోలోజు లోకేష్ చారి అశోక్ చారి ఫిరంగి ధర్మాచారి ఆంజనేయ చారి వెంకటేష్ చారి ప్రశాంత్ చారి ఫిరంగి భాస్కరాచారి కపిలవాయి రమేష్ చారి సింహాద్రి సోమేశ్వర చారి అన్నదానం భాస్కర్ రాయబండి కరుణాచారి నారోజు వెంకటేష్ చారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్నిజయప్రదం చేశారు.

## త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన హారిక

బేతంచర్ల, ఉదయం న్యూస్:



బేతంచర్ల పట్టణానికి చెందిన హారిక పట్టణంలోని జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 568 మార్కులు సాధించి ఒంగోలులోని త్రిబుల్ ఐటీ కళాశాలలో సీటు సాధించింది. మండల విద్యాధికారి సోమశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్రహం, ఉపాధ్యాయులు హారికను అభినందించారు.

## ప్రొటీన్ షేక్‌లో విషంలో కలిపి భార్యను హత్య చేసిన డాక్టర్...!

తన అక్రమ సంబంధాలకు అడ్డువస్తోందని ఓ దంతవైద్యుడు తన భార్యను ప్రొటీన్ షేక్‌లో విషం కలిపి హత్య చేశాడు. అక్రమ సంబంధాలు పెట్టుకోవద్దన్న కారణంతో...ఆమెను వదిలించుకోవాలనే దురుద్దేశ్యంతో..ఆమెను హత్య చేశాడు. తొలుత ప్రొటీన్ షేక్‌లో ఆర్సెనిక్ మిశ్రమాన్ని కలిపాడు. దీంతో ఆమె అస్వస్థతకు గురికాగా ఆమెను హాస్పటల్‌కు చేర్చి, మోతాదుకు మించిన సైనేడ్‌ను ఇచ్చి ఆమెను హతమార్చాడు. ఈ సంఘటన అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని కోలరాడాలో జరిగింది. 2023లో జరిగిన ఈ హత్య కేసులో ఇప్పుడు తుదితీర్పు వెలువడింది. భార్యను హతమార్చిన జేమ్స్ క్రెగ్ (47)కు పెరోల్ లేకుండా 33 సంవత్సరాల జీవిత ఖైదును న్యాయమూర్తి విధించారు. అక్రమ సంబంధాలు పెట్టుకోవద్దని వారిస్తోన్న భార్యతో విడాకులు తీసుకోవాలని క్రెగ్ భావించినా..విడాకుల భరణం ఆయన వద్ద లేకపోవడంతో..ఆమెను హతమార్చాడని న్యాయవాదులు పేర్కొన్నారు. అయితే..దీన్ని క్రెగ్ తరుపున వాదించిన న్యాయవాదులు ఖండించారు. క్రెగ్ భార్య ఆంజెలా క్రెగ్ పలువురితో అక్రమసంబంధాలు నడుపుతోందని,

ఆమెకు అదో వ్యసనంలా తయారై ఆత్మహత్య చేసుకుందని క్రెగ్ న్యాయవాదులు వాదించారు. అయితే, అరాపాహో కౌంటీ కోరొనర్ నిర్వహించిన పోస్టుమార్టం ప్రకారం ఆమె మరణానికి కారణం సైనైడ్‌తో పాటు, కళ్ల బిందువుల్లో ఉపయోగించే టెట్రాహైడ్రజోలిన్ అనే రసాయనమని తేలింది. ఇరు పక్షాల వాదనలు, ఆధారాలను పరిగణలోకి తీసుకున్న అరాపాహో కౌంటీ డిస్ట్రిక్ట్ జడ్జి షే విటాకర్, జేమ్స్ క్రెగ్‌కు పరోల్‌కు అర్హత లేకుండా జీవిత ఖైదును విధించారు. హత్యకు సంబంధించి జీవిత ఖైదుతో పాటు ఇతర ఆరోపణలపై మరో 33 సంవత్సరాల శిక్షను కూడా ఖరారు చేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి రాజీనామా..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షుడు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు ఆయన చేసిన రాజీనామా పత్రాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రఘు రామ్ రెడ్డిలకు పంపించారు. ఆ రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి కోరారు..కొన్ని అనివార్య కారణాలవల్ల తాను రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు..కడప జిల్లా..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి రాజీనామా..

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షుడు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు ఆయన చేసిన రాజీనామా పత్రాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రఘు రామ్ రెడ్డిలకు పంపించారు. ఆ రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి కోరారు..కొన్ని అనివార్య కారణాలవల్ల తాను రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు..

## శ్రీ ఈశ్వరీదేవి మఠానికి పది లక్షల చెక్కును అందజేసిన టిటిడి యువనేత కానాల మల్లికార్జున్ రెడ్డి..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని సాక్షాత్తు పరమేశ్వరి స్వరూపిణి అయిన జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి పది లక్షల రూపాయల విరాళాన్ని ఇస్తామని చెప్పిన మేరకు ఆమొత్తాన్ని టీడీపీ మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెలితే కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో వెలసినటువంటి జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సమక్షంలో శ్రీఈశ్వరీదేవి మఠం ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమారస్వాములవారికి,ఆలయ కార్య నిర్వాహక అధికారి బి.వీ.జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో బ్రహ్మం గారిమఠం మండల డి. అగ్రహారం గ్రామ వాస్తవ్యులు టీడీపీ మండల యువనాయకులు కానాల మల్లి కార్జున రెడ్డి,వారి ధర్మ పత్ని శ్రీమతి కానాల మాధవీరెడ్డి ల చేతుల మీదుగా పది లక్షల రూపాయల విరాళాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మరియు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డిని వారి సతీమణి కానాల మాధవీరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అటాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ కుమార్ స్వాములవారులు మాట్లాడుతూ ఈశ్వరి దేవి మఠం నిర్మాణానికి గాను ఎంతమంది భక్తులు ముందుకు వచ్చి విరాళాలు అందజేసి తద్వారా అమ్మవారి ఆలయం పునర్ నిర్మాణంలో పాలు పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు నాగయ్య, లగసాని గంగరాజు,మస్తాన్,గుజ్జు రామాంజనేయులు,పుట్టాల శివ యాదవ్,యర్ర నాగు ఓబయ్య,నాగిపోగు మధు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటు వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు

**పత్తికొండ నూర్ :(ఉదయంన్యూస్**

పత్తికొండ మండలం హొసూర్ గ్రామానికి చెందిన కురువ రవి(35) పొలానికి వెళ్తుండగా పాముకాటు వేసింది. వెంటనే గమనించిన స్థానికులు పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కోట్ల రూపాయలు వసూలు చేసి ఉడాయించిన

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



Daily Status
In The Court Of :Judicial Magistrate Of First Class-Special(Mobile) PCR Act, RangaReddy-Cum-IV Addl. Metropolitan Magistrate-Cum-IV Addl. Junior Civil Judge
CNR Number :TSR[redacted]
Case Number :STC[redacted]
Smt. Kayithi Kalyani W/O. Gaddam Vijender Versus Smt Devireddy Pallavi W/O. Devireddy Sada Shiva Reddy
Date :11-07-2025

| | | |
|---|---|---|
| Presentee | : | |
| Business | : | Complainant absent, petition under section 256 filed and allowed. Accused present, copies furnished, accused to furnish a personal bond of Rs. 10,000/- with 2 sureties by next date of hearing, call on 11-09-2025. |
| Next Purpose | : | NOTICE |
| Next Hearing Date | : | 11-09-2025 |

Judicial Magistrate of First Class-Special(Mobile) PCR Act, RangaReddy-cum-IV Addl. Metropolitan Magistrate-cum-IV Addl. Junior Civil Judge

తాను ఎలాంటి తప్పు చేయలేదు తన మీద అనవసరంగా నిందలు మోపుతున్నారు అంటూ గతంలో బుకాయించిన మునుగోడు ఎమ్మెల్యే "పీఏ" దేవిరెడ్డి సతీష్ రెడ్డి అలియాస్, సదాశివ రెడ్డి.

కోట్ల రూపాయలు మోసపోయిన బాధితులు వేసిన కేసులో భాగంగా కోర్టుకు హాజరైన నిందితుడు సతీష్ రెడ్డి.

ఎలాంటి తప్పు చేయకపోతే కోర్టు కేసులో ఎందుకు హాజరు అవుతున్నారు అనేది సదరు పీఏ చెప్పాలి.

## కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదు

**పోరుమామిళ్ల (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ఈరోజు పోరుమామిళ్ల మండలం గానుగపెంట మరియు ఎస్వి రామాపురం గ్రామపంచాయతీల్లో చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు చేస్తూ ఒక్క ఏడాది కూటమిపాలనలో ప్రజలకు ఎంత బాకీ పడ్డారు అనే విషయంపై వైఎస్ఆర్సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి గారు మరియు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వెంగళరెడ్డి .గానుగ పెంట .సర్పంచ్ చిన్నవీరభద్రుడు .మరియు ఎస్ వి రామాపురం సర్పంచ్ బాలయ్య .ఎంపీటీసీ కృష్ణారెడ్డి. వైసీపీ నాయకులు వెంకటయ్య . డాక్టర్ భాష.వెంకటసుబ్బయ్య చిన్న గురయ్యా .సంటయ్య కృష్ణయ్య .రామ లక్ష్మయ్య. కే బాబ. లక్కినేని ఓబయ్య జెకె. నారాయణ .రమణయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు ఎలక్షన్లకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేసి ఓట్లు వేయించుకొని గెలిచి ఇప్పుడు ఈ ఏడాది పాలనలో ప్రజలను మోసం చేయడం గుర్తు చేసుకుంటూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడ్డారో తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం. కుంటూ బడింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని రైతులకు సంబంధించి అన్ని పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎలక్షన్లకు ముందు చెప్పిన ప్రతి ఒక్క హామీని నవరత్నాల కార్యక్రమంలో పూర్తి చేయడం జరిగిందని ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని ప్రభుత్వ తెలియజేయడమే వైఎస్ఆర్సిపి ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సబితా ఎమ్మెల్యే...

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో పెన్షన్ల ను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత , మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.మైదుకూరు మున్సిపాలిటీలో ఇన్చార్జి మంత్రి సవితమ్మ గారి చేతుల మీదులుగా పెన్షన్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం మైదుకూరు లో 35 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. కొత్తగా మైదుకూరు కు 606 నూతన పెన్షన్లుమంజూరు అయ్యాయన్నారు.4000 రూపాయల పెన్షన్ ఇచ్చే చరిత్ర దేశంలో లేదన్నారు. వైసిపి ప్రభుత్వం లో అర్హత లేని వారికి పెన్షన్ ఇచ్చారన్నారు.. అర్హత లేని వారిని మాత్రమే పెన్షన్లు తీసివేశాం , అది మాజీ శాసనసభ్యుడు గమనించాలన్నారు. పెన్షన్లు ఇవ్వడం లేదన్నది కరెక్ట్ కాదు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తా మన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఒక రూము బాడుగకు ఇచ్చారు.. యాక్షన్ లో తీసుకున్న రూము లో చాపలు, చికెన్ వంటివి అమ్మడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పక్కనే స్కూలు ఉండటం వల్ల చాలా ఇబ్బంది ఉందన్నారు. వారిపై మాకు కక్ష్యలేదన్నారు. ఇదమడక వద్ద రోడ్లో డాబాను తీసేస్తే విమర్శిస్తున్నారు.. ఆ డాబా వద్ద ఎంతోమంది చనిపోయారన్నారు. మేము ఎవరి కడుపు కొట్టము, కక్ష్య సాధింపు చేయమని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి చేస్తున్నము సలహాలు ఇవ్వండి. మరింత అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు.. మైదుకూరు అభివృద్ధికి సీఎం చంద్రబాబు ?220 కోట్లు హామీ ఇచ్చారు. 100 కోట్లు శాంక్షన్ ప్రాసెస్ జరుగుతున్నాయన్నారు..కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తాం తప్ప కక్ష్య సాధింపు మా ఆలోచన లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి బాబు, మాజీ మండలాధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ చంద్ర, కటారి కృష్ణ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నైపుణ్య యువతకు పుట్టినిల్లు రాయలసీమ...!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప,( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



రాయాలసీమ అంటే ఫ్యాక్షన్ కు పుట్టినిల్లు కాదని, రాయలసీమ అంటే.. నైపుణ్య విలువలకు, పట్టుదల గల యువతకు పుట్టినిల్లు అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రశంశించారు. గురువారం రాత్రి కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో.. రాయల్స్ ఆఫ్ రాయలసీమ (%=ా=%) క్రికెట్ టీమ్ లోగో లాంచింగ్ కార్యక్రమానికి జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరరై.. ఆయన చేతుల మీదుగా లోగోను, థీమ్ సాంగ్ వీడియోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 8 నుండి 23వ తేదీ వరకు విశాఖలో జరిగే ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొనే.. రాయలసీమ క్రికెట్ టీమ్ కు సంబంధించి రాయల్స్ ఆఫ్ రాయలసీమ అనే పేరుతో.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫ్రాంచీస్ ప్రాతినిత్యం వహిస్తోందన్నారు. నలుగురు ఐపీఎల్ క్రీడలకు ఎంపికైన నలుగురు క్రీడాకారులతో కలిసి ఒక టీమ్ ఈ రోజు ఒక రాష్ట్ర స్థాయి మ్యాచ్ లో పాల్గొంటున్న అందుకు అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రధాన్యతనునిస్తూ.. క్రీడాలకు అత్యంత ప్రాధాన్యతను ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఇలాంటి క్రికెట్ స్టేడియాలను, క్రీడా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. గతంలో రాయలసీమ అంటే.. సినిమాల్లో చూపినట్లు కాకుండా... పౌరుషానికి, పట్టుదలకు పుట్టినిల్లు అని గుర్తు చేశారు. రాయలసీమలో ఇలాంటి క్రికెట్ స్టేడియం వుండటం అదికూడా కడపలో ఉండటం మన జిల్లా యువతకే కాకుండా రాయల సీమ యువ క్రీడాకారులకు సువర్ణ అవకాశం అన్నారు. రాయలసీమ ప్రాంతాల యువతకు అవకాశాల కొరత తప్ప.. టాలెంట్ లో ఏ మాత్రం కొరత లేదన్నారు. విశాఖలో జరిగే ఏపీఎల్ మ్యాచ్ లో రాయల్స్ ఆఫ్ రాయలసీమ టీమ్ ఖచ్చితంగా విజయ ఢంకా మోగిస్తుందనే ఆశాభావాన్ని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ తోపాటు.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్ శ్రీధర్, కో. చైర్మన్ రాజారెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియోషన్ కడప స్టేడియం చైర్మన్ శ్రావణ్ రాజ్ రెడ్డి, కెఎస్ఆర్ఎం విద్య సంస్థల చైర్మన్ చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కోచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుం సింగవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ...

**కొలిమిగుండ్ల ఆగస్టు 01,(ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని బెలుం సింగవరం గ్రామంలో శుక్రవారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ వెల్ఫేర్ లావణ్య చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 3000 నుండి 4000 వరకు ఒకేసారి 1000 రూపాయలు పెంచిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా వృద్ధులకు 4వేల రూపాయలు పెన్షన్ ఇవ్వలేదని ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే అది కూడా కూటమి ప్రభుత్వంలోనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద లబ్ధిదారులకు 4000 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మార్పీఎస్ నాయకుడు కృష్ణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రఘురాం, అంగనవాడి టీచర్ రంగమ్మ, ఆయా భాగ్యలక్ష్మి, టిడిపి నాయకులు బిజ్జం పెద్ద రామసుబ్బారెడ్డి, శీలం నాగేశ్వర్ రెడ్డి, కట్టుబడి రామ్మోహన్, బాల కంబయ్య, కొలిమిగుండ్లఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, ఎం .పక్కిరా, నసరుద్దీన్, రామాంజనేయులు, పెన్షన్ లబ్ధిదారులు మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖం చూపించాల్సిందే..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇక ముఖ గుర్తింపు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ఎఫ్ఆర్ఎస్, హాజరు అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈఓలు ఆయా ఎంఈఓలు, హెచ్ఎంలను ఆదేశించారు. గత ఏడాది ఎ ౦ బ వ రి న ం ం చి రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా టీచర్ల ముఖగుర్తింపు హాజరును అమలు చేస్తున్నారు. అక్కడ విజయవంతం కావడంతో శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, యూఆర్ఎస్, టీజీఆర్ఈఐఎస్‌లలో అమలు చేయనున్నారు.

డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా..

ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్, యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్ఎంలు, టీచర్ల, నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలుచేయనున్నా రు. హెచ్ఎంలు తమ సెల్‌ఫోన్‌లోని డీఎస్ఈ యాప్‌లో టీచర్ మా డ్యూల్ టీచర్లకు, నాన్‌టీచింగ్ మాడ్యూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు, పాఠశాల సమయం తదితర వివరాలు అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లలో సంబంధిత యాప్‌లో ఇక ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు. నేటినుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. జియోట్యాగింగ్‌ను కూడా ఇస్తారు. పాఠశాలలోనే ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సి. ఒకవేళ సెలవు పెడితే తప్పనిసరిగా యాప్‌లో రిక్వెస్ట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు డీఈఓలకు డెమో ఇచ్చినట్లు సమాచారం. విద్యార్థులకు ఇప్పటికే ముఖగుర్తింపు హాజరు తీసుకుంటున్నప్పటికీ కొన్నిపాఠశాలల్లో అమలుచేయటంలేదు. ఇందుకు పలు కారణాలు చూపుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల వేళలు ఇలా:

పీఎస్‌లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, యూపీఎస్‌లు, హైస్కూళ్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటలవరకు పనివేళలున్నాయి. టీచర్లు ఉదయం నిర్దేశించిన సమయం కంటే ముందుగానే, సాయంత్రం విధుల సమయం ముగిశాక అంటే రోజుకు రెండుసార్లు ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సింటుంది.

ఇప్పటికే కలెక్టర్

ప్రతీరోజు సమీక్ష:

హనుమకొండ జిల్లాలో ఇప్పటికే విద్యార్థులకు తీసుకుంటున్న ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రతీరోజు సమీక్షిస్తున్నారు. హాజరు తక్కువగా ఉన్న పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పుడు టీచర్ల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను సైతం కలెక్టర్ ఏరోజుకారోజు పర్యవేక్షించే అవకాశం ఉంది. మరోవైపు డీఈఓ కార్యాలయాల్లో డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేస్తారు. డీఈఓలు కూడా టీచర్ల అటెండెన్స్‌ను పర్యవేక్షిస్తారు.

దుమ్మాకు చెక్‌పడినట్లేనా?

విధులకు దుమ్మా కొట్టే కొందరు టీచర్లకు ముఖగుర్తింపు హాజరుతో చెక్‌పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిల్లా కేంద్రాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే టీచర్లు కొందరు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదనే ఆరోపణలున్నాయి. ఆలస్యంగా వెళ్లడం, సాయంత్రం నిర్దేశించిన సమయం కంటే ముందే వెళ్లిపోవడంలాంటివి జరుగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రం నుంచి ఇతర జిల్లాలకు రైలు, బస్సుల ద్వారా, గ్రామీణ ప్రాంతాలకు షటిల్ సర్వీస్ చేసే టీచర్లు ఉన్నారు. ఈ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌తో వారికి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. డీఈఓలతోపాటు హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ అటెండెన్స్‌పై ప్రతీరోజు పర్యవేక్షిస్తారు.

శుక్రవారం పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్

కొందరు ఉపాధ్యాయుల దుమ్మాలకు చెక్ పడినట్లే,

విద్యార్థులకు ఉపయోగిస్తున్న డీఎస్ఈ యాప్‌నే వినియోగం


నాలుగు రోజులపాటు రిజిస్ట్రేషన్‌కు అవకాశం.

ప్రభుత్వ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్‌స్కూల్స్, యూఆర్ఎస్, సాధారణ గురుకులాల్లోనూ అమలు

డీఈఓ కలెక్టర్లు ప్రతీరోజు పర్యవేక్షణ.

ఉదయం





# పవన్‌ను కలిసిన దేవరకొండ..

విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్' విడుదల కానున్న వేళ, చిత్ర బృందం పవన్ కళ్యాణ్ ను కలిసింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' సెట్స్ లో పవన్ కళ్యాణ్ ను కలిసి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ కొత్త లుక్ లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ నటించిన పాన్ ఇండియా మూవీ 'కింగ్డమ్' విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 2023 జనవరిలో అనౌన్స్ చేయబడిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్.. రెండున్నరేళ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకు రానుంది. మరికొన్ని గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. అయితే రిలీజ్ కు ముందు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను విజయ్ దేవరకొండ మీట్ అవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది.

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో పవన్, శ్రీలీల మధ్య ఓ సాంగ్ షూట్ చేస్తున్నారు. అయితే బుధవారం సెట్స్‌లో 'కింగ్డమ్' టీమ్ ప్రత్యక్షమైంది. సినిమా విడుదల వేళ చిత్ర బృందం పవన్ పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో తెలియజేశారు.

"ఇదంతా పూర్తి వృత్తంలో జరుగుతుంది. ఆయన్నుంచి శుభాకాంక్షలు అందుకున్న 'కింగ్‌డమ్' ఫ్యామిలీకి ఇది ఒక పవర్ ప్యాక్డ్ మూమెంట్. 'ఉస్తాద్ భగత్ సింగ్' సెట్స్‌లో పవన్‌కళ్యాణ్ ని కలిసే అదృష్టం ఈరోజు టీమ్‌కు లభించింది. అక్కడ ఆయన టీమ్ మొత్తానికి తన బెస్ట్ విషెష్ అందజేశారు" అని సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. దీనికి విజయ్ దేవరకొండ స్పందిస్తూ.. "పవన్ కళ్యాణ్ సార్ ని కలవడం చాలా బాగుంది. ఆయన మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. ఆయన ఒంటరిగా, నిశ్శబ్దంగా ఉండటం ఇష్టం అని చెప్పినప్పటికీ, మేము కాసేపు మాట్లాడుకున్నాం. మేము ఆయన ఆశీస్సులు తీసుకున్నాం. ఆయన ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని పోస్ట్ పెట్టారు.

పవన్ కళ్యాణ్‌ను 'కింగ్డమ్' టీం కలిసిన ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ దేవరకొండ, పవన్ లతో పాటుగా హీరోయిన్లు శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే, నిర్మాత సూర్యదేవర నాగవంశీలను మనం చూడొచ్చు. కింగ్డమ్ ప్రెస్ మీట్ తర్వాత టీం నేరుగా ఉస్తాద్ భగత్ సింగ్ సెట్స్ కు వెళ్లి ఏపీ డిప్యూటీ సీఎంని కలిసినట్లు తెలుస్తోంది. పవన్ కోటు ధరించి కొత్తగా కనిపించడంతో అభిమానులు ఎగ్జైట్ అవుతున్నారు.



# మళ్లీ నటుడిగా పుట్టి తీరతాడు..



ఆదివారం విత్ స్టార్ మా పరివారం షోలో ఫ్రెండ్‌షిప్ డేని సెలబ్రేట్ చేసుకున్నారు. యాంకర్ శ్రీముఖి హోస్ట్ చేస్తున్న ఈ షో లేటెస్ట్ ఎపిసోడ్‌కి సెలబ్రెటీలు తమ ఫ్రెండ్స్‌తో వచ్చారు. ఈ సందర్భంగా షోకి గెస్టుగా నటుడు బాబు మోహన్ వచ్చారు. తన చిరకాల మిత్రుడు, దివంగత కోట శ్రీనివాసరావుతో తన బంధం గురించి బాబు మోహన్ పంచుకున్నారు. కోట ఫోటోని చూస్తూ బాబు ఎమోషనల్ అయ్యారు. ఆగస్ట్ 3 ఫ్రెండ్‌షిప్ డే కావడంతో ఛానల్స్ అన్నీ స్పెషల్ ఈవెంట్స్ చేస్తున్నాయి. ఇందులో భాగంగా స్టార్ మా పరివారం షోలో కూడా ఫ్రెండ్‌షిప్ డే స్పెషల్ అంటూ సెలబ్రేట్ చేశారు. ఇందులో భాగంగా నటుడు బాబు మోహన్‌ని గెస్టుగా పిలిచారు. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా నా బెస్టు ఫ్రెండ్, లెజెండరీ యాక్టర్ బాబు మోహన్ గారిని పిలుస్తున్నానంటూ శ్రీముఖి అనౌన్స్ చేసింది. బాబు మోహన్ రాగానే శ్రీముఖి ఆప్యాయంగా హగ్ చేసుకుంది. ఇక మిగిలిన సెలబ్రెటీలంతా బాబు మోహన్‌తో సరదాగా ఆడిపాడారు. ఇక బాబు మోహన్– కోట శ్రీనివాసరావుని ప్రేమగా హగ్ చేసుకుంటున్న ఫొటో ఫ్రేమ్‌ని ఆయనకి గిఫ్ట్‌గా ఇచ్చింది శ్రీముఖి. ఇది చూసి బాబు ఎమోషనల్ అయ్యారు. కోటన్న మళ్లీ నటుడిగా పుట్టి తీరతాడు అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో శ్రీముఖి ఆయన్ని దగ్గరికి తీసుకొని ఓదార్చింది.

### బాపు రమణల్లా ఎప్పటికీ...

ఇక ఈ ఎపిసోడ్‌కి వచ్చిన రచయిత అనంత శ్రీరామ్ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు. బాపు రమణల స్నేహం గురించి మన తెలుగువారంతా చెప్పుకుంటూ ఉంటారు.. ఇప్పటినుంచి బాబు మోహన్– కోట శ్రీనివాసరావు గారి స్నేహం కూడా శాశ్వతంగా సువర్ణాక్షరాలతో అలా ఈ సినిమా చరిత్రలో లిఖించబడుతుందని ఈ వేదిక సాక్షిగా తెలియజేస్తున్నా అంటూ అనంత శ్రీరామ్ చెప్పారు. ఇలా ప్రోమో అయితే చాలా ఎమోషనల్‌గా ఉంది. వయో భారం, అనారోగ్య సమస్యల కారణంగా కోట శ్రీనివాసరావు (83) జులై 13న కన్నుమూశారు. ఆయన మృతి చలనచిత్ర రంగానికి తీరని లోటు అంటూ చిరంజీవి, వెంకటేష్ సహా సెలబ్రెటీలంతా విచారం వ్యక్తం చేశారు. ఇక కోటతో ఎన్నో సినిమాల్లో కలిసి నటించిన బాబు మోహన్, బ్రహ్మానందం లాంటి నటులైతే కన్నీరుమున్నీరయ్యారు. కోట శ్రీనివాసరావు పార్థివదేహాన్ని చూసి బాబు మోహన్ ఎమోషనల్ అయ్యారు.

# కష్టకాలంలో నా వెంటే..



కష్టకాలంలో దర్శకుడు దేవా కట్టా తన వెన్నంటే ఉన్నారని నటుడు సాయి దుర్గా తేజ్ అన్నారు. గురువారం నిర్వహించిన 'మయసభ' ట్రైలర్ విడుదల వేడుకలో దేవాతో ఉన్న అనుబంధాన్ని తేజ్ గుర్తుచేసుకున్నారు. "దేవా కట్టాతో నాకు పదేళ్లుగా పరిచయం ఉంది. ఆయన తెరకెక్కించిన 'ఆటోనగర్ సూర్య' సినిమా నాపై ప్రభావం చూపింది. అప్పట్లో.. ఆ మూవీ టీజర్ చూసిన వెంటనే ఆయనకు ఫోన్ చేసి నన్ను నేను పరిచయం చేసుకున్నా. తర్వాత జిమ్‌లో కలుసుకునేవాళ్లం. నాతో సినిమా చేయమని విజ్ఞప్తి చేసేవాడిని. అలా 2021లో మా కాంబినేషన్‌లో 'రిపబ్లిక్' వచ్చింది. నా జీవితాన్ని మార్చేసిన ఘటన అదే సమయంలో జరిగింది (రోడ్డు ప్రమాదాన్ని ఉద్దేశించి). ఆ కష్టకాలంలో నా వెన్నంటే ఉన్న వ్యక్తి ఆయన. నేను కోరుకున్నట్టుగానే 'రిపబ్లిక్' క్లైమాక్స్ క్రియేట్ చేశారు. 'మయసభ' గురించి దేవా గతంలోనే చెప్పారు. నేను నటిస్తానంటే.. ఆడిషన్ ఇవ్వమన్నారు "ఆది పినిశెట్టి నేను కలిసి డ్యాన్స్, కిక్ బాక్సింగ్ వంటివి ప్రాక్టీస్ చేసేవాళ్లం. నా లైఫ్‌లో ఓ విలన్ ఉన్నాడు. అతడెవరో కాదు చైతన్యరావు. అతడు నటించిన '30 వెడ్స్ 21' వెబ్‌సిరీస్ చూసిన మా అమ్మ నా పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చింది. 'ఆ అబ్బాయి పెళ్లి చేసుకున్నాడు. నువ్వెందుకు చేసుకోవురా' అని అడిగింది. 'కంగారు పడకండి చేసుకుంటా అని చెప్పా" సరదాగా పేర్కొన్నారు. ఆది పినిశెట్టి చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మయసభ'. దేవా కట్టా, కిరణ్ జయ్ కుమార్ దర్శకత్వం వహించారు. ఇద్దరు స్నేహితులు.. రాజకీయ ప్రత్యర్థులుగా ఎలా మారారన్నది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. ఈ మూవీ నేరుగా ఓటీటీ 'సోనీలివ్' లో ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సినిమాని మూడు భాగాలుగా ప్లాన్ చేసినట్టు దేవా కట్టా తెలిపారు.

# మళ్లీ దొరికేసిన సమంత..



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత, డైరెక్టర్ రాజ్ నిడిమోరుల మధ్య డేటింగ్ రూమర్స్ కొనసాగుతున్నాయి. వీరిద్దరూ కలిసి ముంబైలో ఒకే కారులో డిన్నర్ కి వెళ్లడం హాట్ టాపిక్ గా మారింది. గతంలో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌లలో వీరిద్దరూ కలిసి పనిచేశారు. తరచూ కలిసి కనిపిస్తుండటంతో త్వరలోనే తమ బంధాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో అని నెటిజన్లు భావిస్తున్నారు.

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు, డైరెక్టర్ రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా రూమర్స్ వస్తున్నాయి. ఇద్దరూ కలిసి హాలిడేకి వెళ్తుండటం, రెగ్యులర్ గా కలిసి కనిపిస్తుండటంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరుతోంది. వీటిపై వీరిద్దరూ ఇప్పటి వరకూ స్పందించలేదు. అలా అని పబ్లిక్ గా తిరగడం ఆపలేదు. సామ్ స్వయంగా తన ఇన్స్టాగ్రామ్ లో రాజ్‌తో కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేస్తున్నారు. ఇప్పుడు లేటెస్టుగా రాజ్ - సామ్ ఒకే కారులో వెళ్తూ కనిపించడంతో మరోసారి వార్తల్లో నిలిచారు.

ముంబై వీధుల్లో సమంత - రాజ్ నిడిమోరు కలిసి ఒకే కారులో పయనిస్తూ కనిపించారు. ఫొటోగ్రాఫర్లు ఆ దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించారు. వీరిద్దరూ కలిసి ఓ రెస్టారంట్‌కు డిన్నర్‌కు వెళ్లి వస్తున్నట్లు తెలుస్తోంది. సామ్ ఇందులో క్యాజువల్ టీ షర్ట్ లో నవ్వుతూ కనిపించారు. ఇద్దరూ రిలేషన్ షిప్ లో ఉన్న పుకార్లు షికార్లు చేస్తున్న తరుణంలో, ఒకే కారులో వెళ్తున్న వీడియో వైరల్ అవ్వడం సోషల్ మీడియాలో డిస్కషన్ టాపిక్ అయింది.

రాజ్–డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' వెబ్ సిరీస్ లో సమంత నటించారు. అప్పుడు ఆమె అక్కినేని నాగ చైతన్యతో వైవాహిక బంధంలో ఉన్నారు. సామ్ విడాకులు తీసుకున్న తర్వాత, రాజ్–డీకే దర్శకత్వంలో 'సిటాడెల్: హనీ బన్నీ' అనే మరో వెబ్ సిరీస్ లో నటించారు. ఆ సమయంలోనే రాజ్–సామ్ మధ్య సాన్నిహిత్యం పెరిగిందని, ఈ క్రమంలో డేటింగ్ చేస్తున్నారని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. సమంత నిర్మాణంలో రూపొందిన 'శుభం' సినిమాకి కూడా రాజ్ వర్క్ చేశారు.

'శుభం' రిలీజైన తర్వాత రాజ్ భుజంపై తల వాల్చిన ఫోటోని సమంత షేర్ చేశారు. ఆ తర్వాత పికిల్‌బాల్ ఆడుతూ కనిపించారు. ఇటీవల ఫారిన్ ట్రిప్ లో రాజ్ - సామ్ చట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఇద్దరూ కారులో వెళ్తూ వార్తల్లో నిలిచారు. ఇలా సమంత - రాజ్ తరచుగా కలిసి కనిపిస్తుండటంతో, వారిద్దరూ తమ రిలేషన్ గురించి చెప్పకనే చెబుతున్నారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే తమ బంధాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో అని అంటున్నారు.




# ఆమెను ఎంజాయ్ చేయనీయండి..

తమిళ చిత్ర పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఎక్కువగా ఉందని.. దీని వల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బంది పడిందని ఇటీవల రమ్య మోహన్ అనే ఓ సైకియాట్రిస్ట్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. అందులో హీరో విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని పేర్కొనడంతో అందరూ షాక్ అయ్యారు. సేతుపతి మీద క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు రావడం ఏంటని పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. ఈ వివాదంపై విజయ్ సేతుపతి తాజాగా స్పందించారు. ఆమె ఆరోపణలను ఖండిస్తూ, ఈ విషయంలో తన ఫ్యామిలీ ఎంతో బాధ పడిందని తెలిపారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో కంప్లెయింట్ చేసినట్లు చెప్పారు. "నేనేంటో నాకు తెలుసు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. ఎన్నో ఏళ్లుగా నన్ను చూస్తున్న వాళ్లంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. కానీ నా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఎంతో కలత చెందారు. వాటిని పట్టించుకోవద్దని ఇంట్లో వాళ్ళతో చెప్పాను. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలనే ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు ఆమె ఫేమ్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి అని వారితో చెప్పాను. ఇప్పటికే సైబర్ క్రైమ్‌లో మా టీం ఆమెపై ఫిర్యాదు చేసింది. ఏడేళ్లుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ నేను భయపడలేదు. ఇలాంటివి నన్ను ఏమీ చేయలేవు" అని విజయ్ సేతుపతి అన్నారు.

కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని చెబుతూ రమ్య మోహన్ అనే ఓ సైకియాట్రిస్ట్, ఆర్టిస్ట్ ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కారణంగా తన ఫ్రెండ్ చాలా ఇబ్బంది పడిందని, తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని రాసుకొచ్చింది. ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లోనే డిలీట్ చేసినప్పటికీ, అప్పటికే అది వైరల్ అయిపోయింది. సేతుపతి అభిమానులు ఆమెపై ఫైర్ అయ్యారు. అలాంటి మంచి మనిషిపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని కామెంట్స్ పెట్టారు. అది నిజమే అయితే ఆ ట్వీట్ ఎందుకు డిలీట్ చేశావని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని, దానిపై ఇంత చర్చ జరుగుతుందని ఊహించలేదని తెలిపింది. తన ఫ్రెండ్ గోప్యత కోసం ఆ పోస్ట్ తొలగించినట్లు చెప్పింది.

ఇక విజయ్ సేతుపతి సినిమాల విషయానికొస్తే, నిత్యా మీనన్ తో కలిసి ఆయన నటించిన 'సార్ మేడమ్' చిత్రం ఆగస్టు 1న తెలుగులో విడుదల కానుంది. మరోవైపు పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో సేతుపతి ఓ పాన్ ఇండియా మూవీలో నటిస్తున్నారు. ప్రస్తుతానికి '%ాబతీఅ ాావ్ష్ట్రబజూఫ్ష్ట్రఅ%' అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది.




# 'మయసభ' ట్రైలర్..

## రాజకీయ ప్రత్యర్థులుగా మారిన ఇద్దరు మిత్రుల కథ!!

విలక్షణ దర్శకుడు దేవా కట్టా సారథ్యంలో 'మయసభ' అనే వెబ్ సిరీస్ రూపొందించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆది పినిశెట్టి, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించారు. సాయి కుమార్, దివ్య దత్తా, నాజర్, రవీంద్ర విజయ్, శత్రు, తాన్య రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేవా కట్టా చెప్పనప్ప టికీ ఈ సిరీస్ దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖ ర్ రెడ్డి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుల నిజ జీవిత పాత్రల ఆధారంగా రూపొందించారనే విషయం టీజర్‌తో స్పష్ట మైంది. సోనీలివ్ ఓటీటీలో ఆగస్టు 7 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇద్దరు మిత్రులు వేర్వేరు ఐడియాలజీతో రాజకీయ ప్రత్యర్థులు గా ఎలా మారారనే ఆసక్తికరమైన కథాంశం తో ఈ పొలిటికల్ వెబ్ సిరీస్ తెరకెక్కింది.



# హిట్ కొట్టాం..

విజయ్ దేవరకొండహీరోగా నటించిన 'కింగ్డమ్' సినిమా గురువారం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్మిక తాజాగా పోస్టు పెట్టారు. "విజయ్.. నీకు, నిన్ను అభిమానించే వారికి ఈ విజయం ఎంత కీలకమైందో నాకు తెలుసు. మనం హిట్‌కొట్టాం" అంటూ ఆనందం వ్యక్తం చేశారు. రష్మిక ట్వీట్‌పై విజయ్ దేవరకొండ స్పందించారు. 'మనం హిట్‌కొట్టాం' అని పేర్కొన్న ఆయన హార్ట్ ఎమోజీ జోడించారు.

'ఈసారి మనం హిట్ కొడుతున్నాం అన్నా' అని తన అభిమానులంతా ఆకాంక్షిస్తున్నారని విజయ్ ప్రమోషన్స్‌లో పలుమార్లు ప్రస్తావించారు. అలా 'మనం కొడుతాం' అనే డైలాగ్ ఇటీవల సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపించింది. ఆ ఉద్దేశంతోనే రష్మిక 'మనం హిట్ కొట్టాం' అని పేర్కొన్నారు. సినిమా విడుదలకు ముందు 'కింగ్డమ్' టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్'లో కలిసి నటించిన విజయ్– రష్మిక స్నేహితులనే సంగతి తెలిసిందే. మరోవైపు, పలువురు హీరోలు 'కింగ్డమ్' బృందానికి విషెస్ తెలిపారు. నారా రోహిత్, మంచు మనోజ్, సందీప్ కిషన్ తదితరులు ఈ మేరకు పోస్టులు పెట్టారు. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామాగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రమిది. విజయ్‌తోపాటు ఆయన సోదరుడిగా నటించిన సత్యదేవ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. సినిమాలో విజువల్స్, నేపథ్య సంగీతం, ఎమోషన్స్ కీలకం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,